క్లుప్తంగా

ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని దీక్ష

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ సంఘాల, పార్టీల నాయకులు సోమవారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన కార్యాలయాలన్నింటిని చండూరులో ఏర్పాటు చేయడం దారుణమన్నారు. దీక్షలో పందుల అంజయ్య గౌడ్, మాదగోని నరేందర్‌గౌడ్, బొల్లూరి రమేష్, అక్కెనపల్లి సతీష్, వరంగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందుకుంటున్న విజయ్

శాలిగౌరారం : మండలంలోని ఊట్కూరు యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్ సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బొడ్డు విజయ్, ప్రధాన కార్యదర్శిగా గద్దగూటి మహేష్, ఉపాధ్యక్షుడిగా బొమ్మగాని పెదబాలరాజు, కార్యదర్శిగా బుర్రె శ్రీకాంత్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రంగు భిక్షంగౌడ్, యరాల శ్రీనివాస్‌రెడ్డి, రంగు సైదులు, కట్లకుంట్ల రమేష్, కుర్ర కర్ణాకర్, మోదాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'పాలకుల నిర్లక్ష్యంతో అసంపూర్తిగా కాల్వలు'

చిట్యాల : పాలకుల నిర్లక్ష్యంతోనే చిట్యాల మండలానికి సాగునీరు అందించే ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల ఆధునీకరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి విమర్శించారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల వద్ద సోమవారం పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా నేటికీ సాగునీటి కాల్వలు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరికల్ గోపాల్, ఎర్రమాద శ్రీనివాస్ పటేల్, చిట్టిమల్ల శ్రవణ్‌కుమార్, ఉయ్యాల లింగస్వామి, కందాల చంద్రారెడ్డి, సురిగి మల్లారెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నర్సింహ, జోర్రిగల వెంకన్న పాల్గొన్నారు.

పెన్షన్లు సకాలంలో చెల్లించాలి

నల్లగొండ టౌన్ : సకాలంలో పెన్షన్లు చెల్లించాలని పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్, కోశాధికారి హన్మంతరెడ్డి, కో చైర్మన్ రాజమల్లయ్య, పి.వెంకటయ్యలు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్లు ఒకటో తేదీన చెల్లించాల్సి ఉండగా 15వ తేదీ వరకు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు.

వాహనాల తనిఖీ



పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

చండూరు : మున్సిపల్ కేంద్రంలో ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేటు లేని 8 వాహనాలతోపాటు మైనర్లు నడుపుతున్న మరో మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు సంబంధిత అన్ని పత్రాలు ఉండాలన్నారు. పిల్లల చేతికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు శిక్షకు అర్హులవుతారన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థుల రాస్తారోకో

నాంపల్లి : మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు నాంపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానగంటి మహేష్, శ్రీకాంత్, కోటేష్, శంకర్, శివ, గణేశ్, మహేష్, సంతోష్, అంజలి, కృప తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌పై ఆందోళన

- చండూరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడంపై అసంతృప్తి
- నిరసన తెలియజేస్తున్న మునుగోడు, నాంపల్లి మండలాల అఖిలపక్ష నాయకులు, ప్రజలు
- రిలే దీక్షలు ప్రారంభం



రిలే దీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : ఉప ఎన్నిక సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం చండూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ గత సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంలో మునుగోడు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రం మునుగోడు ఉంటే ఇప్పటికే తాలుకా కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్, ఎస్టీఓ, పోలీస్ సర్కిల్ కార్యాలయం, డిగ్రీ కళాశాలను చండూరులో ఏర్పాటు చేశారు. మునుగోడులో ఇప్పటి వరకు జూనియర్ కళాశాల, పెద్ద ఆస్పత్రి కూడా లేదు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాలయం కూడా చండూరులో ఏర్పాటుచేయడంతో నామినేషన్ల స్వీకరణ అక్కడి నుంచే కొనసాగిస్తున్నారు. ఐదేళ్ల క్రితం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చండూరులో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైతే పలు సంఘాల నాయకులు ఆందోళనలు చేయడంతో పాటు పత్రికల్లో కథనాలు రావడంతో క్యాంపు కార్యాలయం మునుగోడులో నిర్మించారు. ఇప్పుడు రెవెన్యూ డివిజన్ కార్యాలయం చండూరులో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో మండలంలోని పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు డివిజన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. మునుగోడు డివిజన్ సాధన సమితి పేరుతో ఓ వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేసి అందులో ప్రజల నుంచి అభిప్రాయాలను కోరుతున్నారు.

మంత్రికి వినతులు ఇవ్వాలని..

రెవెన్యూ డివిజన్ కార్యాలయం మునుగోడులో ఏర్పాటుచేస్తే మద్దతు ఇస్తామని, చండూరులో ఏర్పాటుచేస్తే ఒప్పుకునేది లేదని మండలంలోని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఒకవేళ ఆ కార్యాలయం చండూరులో ఏర్పాటుచేస్తే మునుగోడు మండలాన్ని నల్లగొండ డివిజన్‌లో కొనసాగించాలని కోరుతున్నారు. మునుగోడు డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. సోమవారం నుంచి మునుగోడు మండల కేంద్రంలో రిలే దీక్షలు ప్రారంభించారు. మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందించేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై అభ్యంతరాలు తెలియజేసేందుకు 15 రోజుల గడువు ఇచ్చినందున గడువులోపు ఆందోళన చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. అదేవిధంగా చండూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నాంపల్లి మండలంలో కూడా ప్రజలు ఆందోళనలు చేపట్టారు.

మునుగోడు అభివృద్ధి చెందడం లేదు



ఏళ్లుగా మునుగోడు మండలాన్ని పట్టించుకునే వారు లేకుండా పోయారు. పేరుకు నియోజకవర్గ కేంద్రమైనా ప్రభుత్వ కళాశాల, 30 పడకల ఆస్పత్రి లేదు. డివిజన్, ఇతర కార్యాలయాలను చండూరులో ఏర్పాటు చేశారు. దీంతో మునుగోడు మండలం అభివృద్ధి చెందడం లేదు. నూతన రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఇక్కడ ఏర్పాటుచేస్తే సంతోషిస్తాం.

– మిర్యాల వెంకన్న, మునుగోడు సర్పంచ్

మునుగోడులో ఏర్పాటు చేయాలి



మునుగోడును చండూరు డివిజన్‌లో కలిపితే ఆందోళనలు చేపడుతాం. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన కార్యాలయాలు పక్క మండలాల్లో ఏర్పాటుచేయడంతో మునుగోడు మండలం అభివృద్ధికి నోచుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు పునరాలోచన చేసి డివిజన్ కార్యాలయం మునుగోడులో ఏర్పాటు చేయాలి.

– బీసం విజయ్, యాదవ సంఘం జిల్లా నాయకుడు

సహకార సంఘాలతో మెరుగైన సేవలు



నల్లగొండ రూరల్ : సహకార సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ రూరల్ : ప్రాథమిక రైతు సహకార సంఘాలతో క్షేత్రస్థాయిలో రైతులకు మెరుగైన సేవలు అందుతాయని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గొల్లగూడెం సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి సంఘం చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలులో గొల్లగూడెం సహకార సంఘం జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఎరువులు, విత్తనాలు రైతులకు అందించడంతోపాటు పంట రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, ఇళ్ల నిర్మాణానికి, కొనుగోలుకు రుణాలు ఇచ్చి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ప్రతి రైతుకు జీవిత బీమా చేయించి రైతు కుటుంబాలకు ధీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్, జిల్లా ఆడిట్ అధికారి గోలి శ్రీనివాస్, డైరెక్టర్లు రుద్రాక్షి వెంకన్న, హాశం, దోటి అంజయ్య, తక్కెల్ల రేణుక, జనార్దన్‌రెడ్డి, యామ దయాకర్, రవీందర్‌రెడ్డి, జంగయ్య యాదవ్, బాషపాక హరికృష్ణ, ఈసం లింగయ్య, పెరిక యాదయ్య, అంజయ్య, శివయ్య, సీఈఓ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని రాయినిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, సర్పంచ్ మైనం నాగయ్య, ఎంపీటీసీ ముత్తినేని అనూష, ఉప సర్పంచ్ బొంత రాములు, కందుల లక్ష్మయ్య, దాసరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కనగల్ : మండల పరిధిలోని బుడుమర్లపల్లి గ్రామంలో దాతల సహకారంతో రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీభక్తాంజనేయ, సీతారామ చంద్రస్వామి ఆలయ భూమిపూజ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, సర్పంచ్‌లు కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, పగిళ్ల యాదగిరి, ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మామిడాల శివ, గుత్తా శశిధర్‌రెడ్డి, కోయ భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు



చిట్యాల : రాశి బోనం సమర్పిస్తున్న యాదవులు



నార్కట్‌పల్లి : బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



మునుగోడు : బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



గట్టుప్పల్ మండల కేంద్రంలో బోనం తీసుకెళ్తున్న ఎంపీపీ పల్లె కళ్యాణి, సర్పంచ్ ఇడెం రోజా

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గంగాదేవి, పెద్దమ్మ తల్లి–పెద్దిరాజు ఆలయంలో సోమవారం యాదవ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పెద్దమ్మ తల్లికి రాశి బోనం సమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, గ్రామ పెద్దగొల్ల సుంకరబోయిన నర్సింహయాదవ్, ఆవుల నర్సింహయాదవ్, బొడ్డు శ్రీనివాస్‌యాదవ్, దోటి భిక్షంయాదవ్, బెలిజ సత్యంయాదవ్, మంటిపల్లి నాగరాజు, సాగర్ల నర్సింహ పాల్గొన్నారు.

బీరప్ప బోనాల పండుగ

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామంలో కురుమ కులస్తులు సోమవారం బీరప్ప బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో దేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చెరుకుపల్లి మల్లేష్, గుత్తి పెద్దగాలయ్య, గుజ్జ నర్సింహ, చెరుపల్లి వెంకన్న, గుత్తి శేఖర్, లింగస్వామి, నాగార్జున, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టులో..

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో సోమవారం బీరప్ప బోనాల వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనంలో వండిన నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్గ బాలకృష్ణ, పెద్ద కుర్మ చీర యాదయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలి

చిట్యాల : పట్టణంలో ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, నేరడ, తాళ్లవెల్లెంల, వట్టిమర్తి, చిన్నకాపర్తి గ్రామాల్లో గతంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని, లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ తదదితరులు పాల్గొన్నారు.

ప్రగతి భవన్‌కు పాదయాత్ర

చిట్యాల: సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని కోరుతూ భద్రాచలం నుంచి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌కు పాదయాత్ర చేపట్టిన రామారావుకు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్వాగతం పలికారు. పాదయాత్ర చేస్తున్న రామారావుకు ఎంపీటీసీ వేయి రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రామారావుకు బీఆర్ఎస్ నాయకులు ఉడుగు శేఖర్ గౌడ్, లింగస్వామిగౌడ్, తుమ్మల మధుసూదన్‌రెడ్డిలు భోజన ఏర్పాట్లు చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి



నకిరేకల్ : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



చండూరు : సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నకిరేకల్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్‌లో సోమవారం అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు పాడిచేటి నాగమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, లక్ష్మీ, తరలా శోభారాణి, లూర్దు మేరీ, అండాలు, లలిత, లతీఫా, జయమ్మ, అరుణ, సుష్మిత, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

చండూరు : అంగన్‌వాడీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షుడు నలపరాజు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూర్, గట్టుప్పల్ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చండూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ధనుంజయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, బరిగెల వెంకటేష్, బొడ్డు వెంకన్న చండూర్, గట్టుప్పల్ మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు జగదీశ్వరి, కేదారి, సునీత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మునుగోడు : అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షుడు చాపల శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అంగన్‌వాడీ సిబ్బంది సోమవారం మునుగోడు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది దాసరి అన్నపూర్ణ, నెల్లికంటి అన్నపూర్ణ, లక్ష్మి, లలిత, పారిజాత, రాధిక, ధనమ్మ, విన్నసమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

నల్లగొండ టూటౌన్ : యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు ప్రధాని మోదీ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని హుందాయ్ షోరూం అధినేత విజయ్‌మోహన్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనను పురస్కరించుకుని గత నెల 20న ఎన్ కాలేజీలో ప్రారంభమైన క్రీడాపోటీలు సోమవారం ముగిశాయి. విజేతలు ఆర్ 11 క్రికెట్ టీంకు మొదటి బహుమతి రూ.లక్ష, ఆర్‌సీబీ టీమ్‌కు ద్వితీయ బహుమతి రూ 50 వేల విలువ గల చెక్కులను విజయ్‌మోహన్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో పోటీతత్వం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, యాదగిరిచారి, ఐతరాజు సిద్ధు, గడ్డం మహేష్, ఈశ్వర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మీనయ్యకు నివాళి

కేతేపల్లి : మండలంలోని తుంగతుర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు లకపాక మీనయ్య సంతాప సభ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత దైద రవీందర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకలు వేర్వేరుగా పాల్గొని మీనయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, కోట లింగయ్య, లకపాక వెంకన్న, పాపయ్య,సైదులు, లోకేష్, గోవింద్, గుండగాని శ్రీను, చెరుకు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

క్వాలిటీ కంట్రోల్ రూం ప్రారంభం

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యనిర్వాహక కార్యాలయంలో క్వాలిటీ కంట్రోల్ రూంను సోమవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, కనగల్ ఎంపీపీ కరీంపాషా, కొప్పు రాంబాబు, ఈఈ దయాకర్‌రెడ్డి, నాగయ్య, చెన్నకేశవులు, రవికుమార్, లక్ష్మయ్య, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నేతి రఘుపతి

రామగిరి(నల్లగొండ) : నల్లగొండలో గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయాన్ని సమితి అధ్యక్షుడు నేతి రఘుపతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ ఈ నెల 18న వినాయక చవితి ప్రారంభమై సెప్టెంబర్ 27న నిమజ్జనం ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి మామిడి శ్రావణ్ మాట్లాడుతూ గణేశ్ మండపాల రిజిస్ట్రేషన్లు ఇతర సలహాల కోసం కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు ఆర్‌కె.ప్రదీప్, యలిజాల నరసింహ, భీమనపల్లి శ్రీకాంత్, నరేష్, శివరామ్, క్రాంతి, సాత్విక్, యాదగిరిచారి, గోవర్ధన్, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బండారు ప్రసాద్, నీరజ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడికి పురస్కారం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఉత్తరపల్లి అనంతాచారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ సేవా ట్రస్ట్ వారు ఉత్తమ అర్చక పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనంతాచారిని సోమవారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వ్యవస్థాపకుడు పెండోట సోము, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.



అనంతాచారిని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

వంతెన నిర్మాణానికి మోక్షం

- దర్వేశిపురం అయిలేటి వాగుపై వంతెన నిర్మాణానికి రూ.12.40 కోట్లు మంజూరు
- ఆలయానికి ఇరువైపులా రూ.60 లక్షల వ్యయంతో సీసీ నిర్మాణం



శిథిలావస్థకు చేరిన దర్వేశిపురం వంతెన

కనగల్ : దర్వేశిపురం (పుష్కరఘాట్) అయిలేటి వాగుపై నూతన వంతెన నిర్మాణానికి మోక్షం కలిగింది. వంతెన నిర్మాణానికి రూ.12.40 కోట్లు రోడ్స్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్‌డీఎఫ్) కింద నిధులు మంజూరయ్యాయి. నిజాం కాలం నాటి వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ఇరుకుగా మారింది. దీంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. వర్షాకాలంలో వంతెనపై నీళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెన ఇరుకుగా ఉండడంతో ఎదురుగా పెద్ద వాహనం వచ్చిందంటే వాహనాలు నిలుపుకుంటున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు సమస్యలు తీరనున్నాయి.

ఆలయానికి ఇరువైపులా సీసీ రోడ్డు

వంతెన నిర్మాణంతోపాటు ఆలయానికి ఇరువైపులా ఆర్‌అండ్‌బీ రోడ్డు హద్దు ఉన్నంత వరకు రూ.60 లక్షలకు పైగా నిధులతో సీసీ నిర్మాణం చేపట్టనున్నారు. గతంలో సీసీ నిర్మాణం పూర్తిగా లేకపోవడంతో కొంతమంది రోడ్డుకు అనుకుని దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో భక్తుల రద్దీ ఉన్నప్పుడు ఇబ్బందికరంగా మారేది. వంతెన, సీసీ నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు, ఆలయం వద్ద భక్తులకు తిప్పలు తప్పనున్నాయి.

ఇబ్బందులు తీరనున్నాయి



వంతెన నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు ఇబ్బందులు తీరనున్నా యి. నిజాం కాలంలో నిర్మించిన వంతెన ఇరుకుగా మారి శిథిలాస్థకు చేరింది. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

–మందలి పరమేష్, అమ్మగూడెం

త్వరలో పనులు మొదలుపెడతాం



దర్వేశిపురం అయిలేటి వాగుపై నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే ఆన్‌లైన్ టెండర్లను పిలిచి పనులు మొదలుపెట్టే విధంగా చూస్తాం. వంతెన నిర్మాణానికి ఆర్‌డీఎఫ్ నిధులు రూ.12.40 కోట్లు మంజూరయ్యాయి.

–గౌస్ ఆర్‌అండ్‌బీ డీఈ

కేసీఆర్ మోసాలపై పోస్టుకార్డు ఉద్యమం



పోస్ట్‌కార్డు పంపే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్

నకిరేకల్ : రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ చేసిన మోసాలను పోస్టుకార్డుపై ముద్రించి ప్రగతి భవన్‌కు పంపే కార్యక్రమాన్ని సోమవారం నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేసీఆర్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తల శ్రీనివాస్‌యాదవ్, యూసఫ్, దికొండ ధనమ్మ, చెనగాని రాజశేఖర్‌గౌడ్, లెనిన్, వంటిపాక ప్రసాద్, దైద సురేష్, వంటిపాక నక్షత్, నర్సింగ్ మహేష్, గిరి, శ్రవణ్, మహ్మద్, జావీద్, పాష, చనగాని నాగరాజు, చెరుపల్లి సైదులు, మాచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ పత్రాలు అందజేత



రుణమాఫీ పత్రాలు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు రుణమాఫీ పత్రాలను పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రాథమిక సహకార పరపతి సంఘంలో రుణాలు పొందిన 417 మంది రైతుల ఖాతాల్లో రూ.1.23 కోట్లు జమ అయినట్లు తెలిపారు. రుణమాఫీ అయిన రైతులు కొత్త రుణాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏట శ్రీనివాస్, సీఈఓ మల్లారెడ్డి, సహకార బ్యాంకు మేనేజర్ మిర్యాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కుందారపు వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు నిమ్మల సత్యనారాయణ, సిబ్బంది సీహెచ్ చంద్రయ్య, సైదులు, సైదమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నీటి కుంటను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్

నల్లగొండ టౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ ప్రబలకుండా చూడాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాద్ అహ్మద్ సూచించారు. సోమవారం నీలగిరి పట్టణంలోని పలు వార్డుల్లో మురికి గుంటలు ఉన్న ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు. పాతటైర్లు, కుండల్లో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహన సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పటు వీధుల్లో నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు,. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సురిగి శంకర్, గడ్డం శ్రీనివాసులు, సీహెచ్ నాగరాజు జవాన్‌లు సైదులు, చింతమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.